Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

పేజీలు 12

ఆదివారం 26-1-2025

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

ఆదివారం, 26 జనవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ దినోత్సవం

# నేడు 4 పథకాలకు శ్రీకారం

## హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో..

### మధ్యాహ్నం ప్రారంభం.. అనర్హులకు లబ్ధి చేకూరితే చర్యలు

### నాలుగు పథకాలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### నేడు కోస్గి మండలం చంద్రవంచలో

### కొత్త స్కీములు ప్రారంభించనున్న సీఎం

### మండలానికి ఓ గ్రామం.. వందశాతం అమలు

### మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు: డిప్యూటీ సీఎం భట్టి

### ఫిబ్రవరి మొదటి వారంలో షెడ్యూల్.. ఇండ్ల కేటాయింపులో

### అవినీతికి తావు లేదు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జనవరి 25:** అర్హులందరికీ రైతు భరోసా, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం సన్న ద్ధం అయ్యింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలకు సంబంధించి శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సం బంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న నాలు గు పథకాల్లో అనర్హులకు లబ్ధి చేకూరితే చర్య లు తప్పవని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. నాలుగు కొత్త పథకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోందని చెప్పారు. గతంలో ఎప్పుడు ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించలేదన్నారు. ప్రజల సంక్షే మం, అభివృద్ధి కోసమే ఇందిరమ్మ పాలన సాగుతోందన్నారు. ఏ ఒక్క అర్హుడికీ అన్యా యం జరగొద్దని, అందుకు ప్రతీ అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం ఆదేశించారు. అనర్హులకు లబ్ధి చేకూర్చితే ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. సమీక్షా సమావేశం లో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పర్యటించనున్నారు. నాలుగు పథకాలను సీఎం నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని చంద్రవంచలో ప్రారంభించనున్నారు.

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు: డిప్యూటీ సీఎం భట్టి**

ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం నాలుగు పథకాలను ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అర్హులందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను చేరవేస్తామని చెప్పారు. అర్హుల్లో ఏ ఒక్కరూ మిగలకుండా, ఎవరికీ అన్యా యం జరగకుండా పథకాలను అమలు చేస్తామని తేల్చి చెప్పా రు. శనివారం సచివాలయంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల నిర్వ హించిన గ్రామ సభల్లో నాలుగు పథకాలకు లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయన్నాయన్నారు. ఇందులో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు ఎక్కువ అప్లికేషన్లు వచ్చినట్లు వెల్లడించారు. వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి - మిగతా 2వ పేజీలో



డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

# డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి పద్మవిభూషణ్




డా. డీ నాగేశ్వర్‌రెడ్డి (తెలంగాణ) పద్మవిభూషణ్ | వాసుదేవన్ నాయర్ (కేరళ) పద్మవిభూషణ్ | నందమూరి బాలకృష్ణ (ఆంధ్రప్రదేశ్) పద్మభూషణ్ | అనంతనాగ్ (కర్ణాటక) పద్మభూషణ్ | శోభన (తమిళనాడు) పద్మభూషణ్ | మందకృష్ణ మాదిగ (తెలంగాణ) పద్మశ్రీ

## వాసుదేవన్ నాయర్‌కు కూడా..

### బాలకృష్ణ, అజిత్, మనోహర్ జోషి, శోభన చంద్రకుమార్‌లకు పద్మభూషణ్

### మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ

### విదేశీయులకు కూడా పద్మ అవార్డులు

**న్యూఢిల్లీ, జనవరి 25:** కేంద్ర ప్రభుత్వం మొత్తం 139 మందికి ప్రతిష్టాత్మక పద్మ అవార్డులను ప్రకటించింది. 7 పద్మవిభూషణ్, 19 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ అవా ర్డులకు పలువురిని ఎంపిక చేసింది. తెలంగాణకు చెందిన డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్ రెడ్డికి వైద్య రంగంలో పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ప్రముఖ తెలుగు హీరో నందమూరి బాలకృష్ణకు కళల విభాగంలో పద్మభూషణ్ పురస్కారం లభించింది. తెలంగాణకు చెందిన మందకృష్ణకు పద్మ పురస్కారం లభించింది. ఇక క్రీడల రంగంలో ఐదుగురికి పద్మ అవా ర్డులు లభించాయి. హాకీ మాజీ ఆటగాడు శ్రీజేష్ (కేరళ) కు పద్మభూషణ్ అవార్డు రాగా.. మాజీ క్రికెటర్ అశ్విన్ (తమిళనాడు), మాజీ ఫుట్‌బాల్ ఆటగాడు విజయన్ (కేరళ), అథ్లెటిక్స్ కోచ్ సత్యపాల్ సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)కు పద్మశ్రీ, పారా అథ్లెట్ హర్వీందర్ సింగ్ (హర్యానా)కు అవార్డులు లభించాయి. కొందరికి మరణానంతరం పద్మ అవార్డులు రాగా.. విదేశీయులను అవార్డులు వరించాయి.

**పద్మశ్రీ అవార్డు గ్రహీతలు (మొత్తం 113 మంది)**


- మందకృష్ణ మాదిగ (ప్రజావ్యవహారాలు)- తెలంగాణ
- అశ్విన్ (క్రీడలు)- తమిళనాడు
- అరుంధతీ భట్టాచార్య (ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ)- మహారాష్ట్ర
- అర్వింద్ శర్మ (సాహిత్యం, విద్య)- కెనడా
- హర్వీందర్ సింగ్ (పారాఒలింపియన్)- హర్యానా
- హ్యూగ్ అండ్ కొల్లీన్ గాంట్జర్ (జర్నలిజం) (మరణానంతరం)- ఉత్తరాఖండ్ - 2వ పేజీలో

# ఇందిరమ్మ పేరున ఒక్క ఇల్లూ ఇవ్వం

### కొత్త రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ఉండాల్సిందే

### లేదంటే కేంద్రమే నేరుగా బియ్యం ఇస్తుంది

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




# దిగజారుడు రాజకీయం

### ఇందిరాగాంధీ త్యాగం ముందు బీజేపీ ఎంత?

### పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్



**హైదరాబాద్, జనవరి 25:** పీఎం ఆవాస్ యోజన పేరుతో కేంద్రమిచ్చే ఇండ్లకు 'ఇందిరమ్మ' పేరుపెడతానంటే ఒక్క ఇల్లు కూడా ఇవ్వమంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్య లపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. బండి సం జయ్ చేసి న వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శమని, తెలంగాణ సమాజానికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ త్యాగం ముందు బీజేపీ ఎంత అంటూ ప్రశ్నించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం నుంచి నిధులు ఇవ్వడం ఒక బాధ్యత అని, రాష్ట్ర ప్రజలు కూడా కేంద్రానికి పన్నులు చెల్లిస్తారనే విషయాన్ని కేంద్రమంత్రి - 2వ పేజీలో




# కిడ్నీ రాకెట్‌లో తొమ్మిదిమంది అరెస్టు

### ప్రధాన నిందితుడు డాక్టర్ అవినాశ్

### అక్రమ వైద్య వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతాం

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

-2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సంచలనం

### త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

### ఫోన్ ట్యాప్ అయినట్టు గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 25:** రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సంచలనాత్మక - మిగతా 2వ పేజీలో

# ఫోన్ టాపింగ్ కేసులో మరో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)



విషయం వెలుగులోకి వచ్చింది. బీజేపీ సీనియర్ నేత, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ కూడా టాప్ అయినట్టుగా తాజాగా పోలీసులు గుర్తించారు. 2023 అక్టోబర్ 26న ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియామకం అయ్యారు. 2023 నవంబర్ 15 నుంచి 30 మధ్య కాలంలో ఇంద్రసేనారెడ్డి ఫోన్ టాప్ అయినట్టుగా పోలీసుల దర్యాప్తులో తేలింది. రాష్ట్రంలో ఇప్పటికే ఫోన్ టాపింగ్ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాక ర్‌రావు, మరో కీలక వ్యక్తి శ్రవణ్ కుమార్‌లు అమెరికాలో ఉండగా, ఈ కేసులో ఏ4గా ఉన్న అదనపు ఎస్పీ తిరుపతన్న ఎనిమిది నెలలుగా జైలులోనే ఉన్నాడు. ఈ కేసులో కీలకమైన నిందితులు ప్రభాకర్ రావు, శ్రవ ణ్‌రావులను విచారణ నిమిత్తం అమెరికా నుంచి రప్పించేందుకు రాష్ట్ర పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కరుడుగట్టిన నేరస్థులను అప్పగించేందుకు భారత్‌తో అమెరికాకు ఒప్పందం ఉన్న నేపథ్యంలో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను ఎక్స్‌ట్రడిషన్ (నేరస్థుల అప్పగింత) ప్రక్రియ ప్రారం భించనున్నట్టుగా తెలుస్తుంది. ఈ క్రమంలో సీఐడీ ద్వారా కేంద్ర హెూం శాఖకు నివేదిక పంపిస్తే అక్కడి నుంచి విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా అమెరికా ప్రభుత్వానికి ఆ నివేదిక వెళ్లాల్సి ఉంటుంది. ఈ నివేదికను అమె రికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటే ఆ ఇద్దరు నిందితులను భారత్‌కు అప్పగించే అవకాశాలు ఉన్నాయి.

# డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి పద్మవిభూషణ్

(మొదటి పేజీ తరువాయి)

- మని విజయన్ (క్రీడలు)– కేరళ
- జోనస్ మాసెట్టి (ఆధ్యాత్మికం)– బ్రెజిల్
- ప్రశాంత్ ప్రకాశ్ (వాణిజ్యం, పరిశ్రమలు)– కర్ణాటక

**పద్మవిభూషణ్ గ్రహీతలు**

- డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్ రెడ్డి (వైద్యరంగం)–తెలంగాణ
- జస్టిస్ జగదీశ్ ఖేహర్ (పదవీ విరమణ)(ప్రజావ్యవహారాలు)– చండీగఢ్
- కుముదిని రజినీకాంత్ లాఖియా (కళలు)– గుజరాత్
- లక్ష్మీనారాయణ సుబ్రమణియం (కళలు)– కర్ణాటక
- వాసుదేవన్ నాయర్ (సాహిత్యం, విద్య) (మరణానంతరం)– కేరళ
- ఓసాము సుజుకీ (వాణిజ్యం, పరిశ్రమలు) (మరణానంతరం)– జపాన్
- శారదా సిన్హా (కళలు)– బీహార్

**పద్మభూషణ్ గ్రహీతలు**

- సూర్యప్రకాశ్ (సాహిత్యం, జర్నలిజం)– కర్ణాటక
- అనంత్ నాగ్ (కళలు)– కర్ణాటక
- నందమూరి బాలకృష్ణ (కళలు) – ఆంధ్రప్రదేశ్
- బిబేక్ దెబ్రాయ్ (సాహిత్యం, విద్య) (మరణానంతరం)– ఎన్‌సీటీ ఢిల్లీ
- జతిన్ గోస్వామి (కళలు)– అస్సాం
- జోస్ చాకో పెరియప్పురం (వైద్యం)– కేరళ
- కైలాశ్ నాథ్ దీక్షిత్ (ఆర్కియాలజీ)–ఎన్‌సీటీ ఢిల్లీ
- మనోహర్ జోషి (ప్రజావ్యవహారాలు) (మరణానంతరం)– మహారాష్ట్ర
- కుప్పుస్వామి చెట్టి (వాణిజ్యం, పరిశ్రమలు)– తమిళనాడు
- శ్రీజేష్ (క్రీడలు)– కేరళ
- పంకజ్ పటేల్ (వాణిజ్యం, పరిశ్రమలు)– గుజరాత్
- పంకజ్ ఉదాస్ (కళలు) (మరణానంతరం)– మహారాష్ట్ర
- అజిత్ కుమార్ (కళలు)– తమిళనాడు
- శేఖర్ కపూర్ (కళలు)– మహారాష్ట్ర
- శోభన చంద్రకుమార్ (కళలు)– తమిళనాడు
- సుశీల్ కుమార్ మోదీ (ప్రజావ్యవహారాలు) (మరణానంతరం)– బీహార్
- వినోద్ ధామ్ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్)– అమెరికా

# నలుగురు హైకోర్టు జడ్జీల ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్, జనవరి 25:** హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ రేణుక యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఈ తిరుమలాదేవి, జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావుతో శనివారం హైకోర్టు మొదటి హాలులో ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్‌ను హైకోర్టు ఇంచార్జి రిజిస్ట్రార్ జనరల్ చదవి వినిపించారు. జస్టిస్ రేణుక యారా మొన్నటి వరకు సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, జస్టిస్ తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా, బీఆర్ మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన)గా సేవలందిస్తూ.. హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి సాధించారు. వీరితో హైకోర్టు పరిధిలో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

**ఏపీలో ఇద్దరు హైకోర్టు జడ్జీలు..**

ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ అవధానం హరినాథశర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరర్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ హరినాథశర్మ మొన్నటివరకు ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా, జస్టిస్ డాక్టర్ లక్ష్మణరావు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా సేవలందించారు. వీరితో ఈ హైకోర్టు పరిధిలో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది.

# ఉస్మానియా కొత్తాసుపత్రికి 31న శంకుస్థాపన

**అధునాతన వసతులతో.. నిర్మాణ పనుల్లో రాజీ పడొద్దు..**
**సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,జనవరి 25:** ఉస్మానియా కొత్త ఆసుపత్రి విషయంలో రాజీ వద్దని, ఆసుపత్రి లో అన్ని అధునాతన వసతులు ఉండేలా నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 31న సీఎం నూతన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న నేప థ్యంలో శనివారం సీఎం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వైద్యా రోగ్య శాఖతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆసుపత్రితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వసతి గృహాలు నిర్మించాలని సూచించారు. పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెళ్లేందుకు నాలుగు వైపులా ప్రవేశ ద్వారాలు ఉండాలన్నారు. అవసరమైన చోట ఇతర మార్గాలను కలుపుతూ అండర్‌పాస్‌లు నిర్మించాలని సూచిం చారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు, పరామర్శకు వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ స్థలం కేటాయించాల న్నారు. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు నిర్మించాలన్నారు. వృద్ధులు మృతిచెందిన తర్వాత, వారి పిల్లలు ఇతర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్నారని, అప్పటివరకు మృతదేహాలను భద్రపరిచేందుకు వీలుగా మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ బాక్సులు సిద్ధం చేయాలని సూచించారు. అవయవ మార్పిడి సమయాల్లో కొన్నిసార్లు హెలీ అంబులెన్స్‌లు వినియోగిస్తున్నందున, ఆవరణలో హెలీప్యాడ్ నిర్మించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలని, ఆసుపత్రికి వచ్చామనే ఎవరికీ భావన కలుగకూడదన్నారు. సమీక్షలో వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్రప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

# నేడు 4 పథకాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 26వ తేదీన పథకాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని భట్టి పేర్కొన్నారు. లక్షల్లో దరఖాస్తులు వచ్చినందు వల్ల అప్లికేషన్లను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేయడం ఆలస్యమవుతుందన్నారు. అందుకే లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ మార్చి వరకు నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని డిప్యూటీ సీఎం చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా, భూమిలేని పేదలు, కనీసం 20రోజుల పాటు ఉపాధి హామీ పనికి వెళ్లిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అందజేయనున్నట్లు చెప్పారు.

**మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభం: మంత్రి ఉత్తమ్**

మండలానికో యూనిట్‌గా ఎంపిక చేసిన గ్రామాల్లో రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి 2:30 గంటల వరకు ప్రతీ మండలంలోని ఓ గ్రామంలో ప్రారంభించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. గ్రామ సభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోని వారు.. ప్రజాపాలన సెంటర్లలో ఇప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి చెప్పారు. అర్హత ప్రకారం ఆ అప్లికేషన్లను అధికారులు పరిశీలిస్తారన్నారు. స్వాతంత్ర్య భారత చరిత్రలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో ఆహార భద్రతకు చొరవ చూపలేదన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ ఆహారభద్రత కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. పదేళ్ల పాటు గత ప్రభుత్వం రేషన్‌కార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. గత పదేళ్లు దొడ్డు బియ్యం ఇచ్చారని విమర్శించారు. కొత్త రేషన్ కార్డులు వచ్చిన తర్వాత తాము ఒకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వబోతున్నామని చెప్పారు. దేశంలోనే ఇది విప్లవాత్మక మార్పు కాబోతోందని మంత్రి అన్నారు.

**ఒకేరోజు నాలుగు పథకాలు చారిత్రాత్మకం**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏకకాలంలో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత కల్పించబోతుందని, రాష్ట్రంలోని 70 నుంచి 73 శాతం వరకు ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సిద్ధాంతాలైన సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని స్పష్టంచేశారు.

**అర్హులందరికీ తెల్లరేషన్‌కార్డులు..**

అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. సామాజిక ఆర్థిక సర్వేలు, ప్రజాపాలన, ప్రజావాణి, మీసేవా కేంద్రాల ద్వారా నమోదు చేసిన దరఖాస్తుదారులను పూర్తిస్థాయిలో కవరేజ్ చేసేలా కార్డులను జారీ చేస్తామన్నారు. జాబితాలో లేనివారు ప్రజా పాలన సేవా కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ ప్రక్రియ ప్రతీ అర్హులైన కుటుంబాలకు చేరేవరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ముగిసిన తర్వాత పేద కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆహార భద్రతను నిర్లక్ష్యం చేసిందన్నారు. బీఆర్‌ఎస్ పదేండ్ల నిర్లక్ష్యాన్ని సరిదిద్దే చారిత్రాత్మక నిర్ణయంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

**ఏడాదిలోనే రైతుల ఖాతాలో రూ.30వేల కోట్లు: తుమ్మల**

ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రైతుల ఖాతాలో దాదాపు రూ.30వేల కోట్లను జమ చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇందులో రైతు రుణమాఫీ రూ.21వేల కోట్లు, రైతు బంధు రూ.7వేల కోట్లు, రైతు బీమాకు రూ.3వేల కోట్లు ఉన్నాయన్నారు. ఇప్పుడు ఇంకో రూ.10వేల కోట్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. అంటే మొత్తం రూ.40వేల కోట్లను ప్రభుత్వం నేరుగా రైతుల పంపిణీ చేసిందన్నారు. సబ్సిడీ, బోనస్, ఎంఎస్‌పీ వంటివి కాకుండానే ప్రభుత్వం రైతుల కోసం భారీగా ఖర్చు చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మొదటి ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిలో ఖర్చు చేయలేదన్నారు.

**అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు: పొంగులేటి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా చిత్తశుద్ధితో నాలుగు పథకాలకు అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గ్రామ సభలు జరిగినప్పుడు కావాలని కొన్ని రాజకీయ పార్టీలు తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నించార న్నారు. కానీ ప్రజలకు మంచి చేయాలన్న దృఢ సంకల్పం తో లాంఛనంగా నాలుగు పథకాలను ప్రారంభించగలుగుతున్నామన్నారు. వాస్తవానికి అన్ని గ్రామాల్లో ఆదివారమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని అనుకున్నా.. అప్లికేషన్లు ఎక్కువ రావడం వల్లే దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. నాలుగు పథకాలను పూర్తిస్థాయిలో ఎప్పుడు, ఎక్కడ అమలు చేస్తామో ఫిబ్రవరి మొదటి వారంలో షెడ్యూల్‌ను ప్రకటిస్తామన్నారు. పేదవాళ్లు ఎవరు కూడా అభద్రతకు లోను కావొద్దన్నారు. ప్రధాన ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ వారి పదేళ్ల పాలనలో వరి వేసుకుంటే ఉరే అన్న విషయాన్ని గుర్తు చేసారు. ఇప్పుడు రైతు కమిటీలు, కల్లాల బాట పట్టడాన్ని తప్పుబట్టారు. కానీ తమ ప్రభుత్వం ఒక్క గింజను కూడా వదిలిపెట్ట కుండా బోనస్‌తో చెల్లించి కొనుగోలు చేసిందన్నారు. పైరవీలు, అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఆదివారం 606 మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వబోతున్నామన్నారు. మంచిని విమర్శించి మరింత పలుచన కావొద్దని విపక్షాలకు హితవు పలికారు. జాబితాలో పేరు వచ్చినా వారు అర్హుల కాదని తెలితే వెంటనే క్యాన్సిల్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# కిడ్నీ రాకెట్‌లో తొమ్మిదిమంది అరెస్టు



**ఎల్బీనగర్, జనవరి 25:** సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలకనంద దవాఖానలో వెలుగుచూసిన కిడ్నీ రాకెట్ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీఐడీకి అప్పగించిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసుకు సంబంధించి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పోలీసులు శనివారం 9 మందిని అరెస్టు చేశారు. సరూర్‌నగర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ టీమ్(ఎస్‌వోటీ), రంగారెడ్డి జిల్లా వైద్యాధికారుల సమన్వయంతో చేపట్టిన దర్యాప్తులో అనేక విషయాలు వెలుగుచూశాయి. ఈ మేరకు శనివారం ఎల్బీనగర్‌లోని రాచకొండ క్యాంప్ కార్యాలయంలో సీపీ సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అలకనంద దవాఖానలో గత ఏడునెలలుగా డాక్టర్ అవినాశ్, అతడి బృందం అక్రమంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేసినట్లు తేలింది. కేసుకు సంబంధించి డాక్టర్ సిద్దంశెట్టి అవినాశ్(జనరల్ సర్జన్)ను ఇప్పటికే అరెస్టు చేశారు, అలకనంద దవాఖాన ఎండీ డాక్టర్ గుంటుపల్లి సుమంత్ ఇతడిని 23వ తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన డాక్టర్ రాజశేఖర్, జమ్ముకశ్మీర్‌కు చెందిన సర్జన్ డాక్టర్ సోహిబ్, ఏపీలోని వైజాగ్‌కు చెందిన పవన్ అలియాస్ కిశోర్, పూర్ణ అలియాస్ అభిషేక్, లక్ష్మణ్, కర్నాటకకు చెందిన పొన్ను స్వామి ప్రదీప్, సూరజ్‌మిశ్రా, తమిళనాడుకు చెందిన శంకర్ కిడ్నీ మార్పిడి అక్రమ వ్యాపారంలో నిందితులు వీరందరూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. మెడికల్ అసిస్టెంట్లు అలకనంద దవాఖాన రిసెప్షనిస్ట్ నర్సగాని గోపిని 23న అరెస్టు చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన రమావత్ రవి, సపావత్ రవీందర్, సపావత్ హరీశ్, పొడిల సాయి వీరిని శనివారం(జనవరి 25వ తేదీ) అరెస్టు చేశారు.

**వాటాలు తీసుకొని ఆపరేషన్లు..:** డాక్టర్ అవినాశ్ చైనాలో ఎంబీబీఎస్ పూర్తిచేసి.. మహారాష్ట్రలోని పూణెలో సర్జరీలో డిప్లొమా చదివి, అక్కడి దవాఖానలో పనిచేశాడు. తర్వాత 2022లో సైదాబాద్‌లోని మాదన్నపేటలో జనని దవాఖానను నిర్వహించాడు. ఆర్థిక ఇబ్బందులతో జనని దవాఖానను మూసివేశాడు. ఈ క్రమంలోనే వైజాగ్‌కు చెందిన లక్ష్మణ్‌తో పరిచయం పెంచుకుని కిడ్నీ మార్పిడీ వ్యాపారం చేద్దామని నిర్ణయించుకున్నారు. దీనికి ఒక్కో సర్జరీకి రూ.2.50లక్షలు చెల్లిస్తానని, వైద్యులతోపాటు సిబ్బంది, కిడ్నీ గ్రహీతలు, స్వీకర్తలను తానే చూసుకుంటానని డాక్టర్ అవినాశ్‌కు లక్ష్మణ్ హామీ ఇచ్చాడు. ఈ ఒప్పందంలో డాక్టర్ అవినాశ్ కిడ్నీ మార్పిడి చికిత్సకు కేవలం ఆపరేషన్ థియేటర్, చికిత్స అనంతరం చేసే ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. ఇద్దరు అంగీకారంతో జననీ దవాఖానలో కిడ్నీ చికిత్స చేయడానికి అవినాశ్ ఒప్పుకున్నాడు. 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు కిడ్నీ మార్పిడి చికిత్సలు చేశారు. ఈ క్రమంలో సైదాబాద్‌లోని జననీ దవాఖానను నిర్వాహణ భారంతో డాక్టర్ అవినాశ్ మూసివేశాడు. అనంతరం డాక్టర్ అవినాశ్ 2024లో అలకనంద దవాఖాన ఎండీ డాక్టర్ సుమంత్‌ను సంప్రదించాడు. కిడ్నీ మార్పిడి చికిత్సకు దవాఖాన ఇవ్వాలని సుమంత్‌ను అవినాశ్ ఒప్పించాడు. దీంతో 2024 నుంచి అలకనంద దవాఖానలో కిడ్నీ మార్పిడి చికిత్సలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జనవరి 21న ఆ దవాఖానలో కిడ్నీ రాకెట్ వెలుగులోకి వచ్చింది. కేసును ఛేదించిన పోలీసు అధికారులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

# నేనేమీ టార్గెట్ కాలేదు..

**ఇండస్ట్రీ అంతటా రైడ్స్ జరిగాయ్: నిర్మాత దిల్‌రాజు**



**సినిమా ప్రతినిధి, జనవరి 25:** నాలుగు రోజులుగా టాలీ వుడ్ ప్రము ఖుల ఇండ్లు, ఆఫీసుల్లో ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు స్పందించారు. తనపై జరిగిన ఐటీ దాడుల నేప థ్యంలో మీడియా తీరు, రూమర్లను ఖండించారు. ఈ విష యమై దిల్‌రాజు శనివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఐటీ దాడులు జరగడం సహజం. మా మీద సెర్చ్ జరిగి 18 ఏళ్లు అయింది. ఇదంతా ప్రాసెస్‌లో భాగమే. గతంలోనూ మాపై 2008లో ఐటీ దాడులు జరిగాయి.. మళ్లీ ఇప్పుడు. ఏ వ్యాపారంలో ఉన్నా ఇలాంటి రైడ్స్ సహజం. అలా మా నివాసాలు, ఆఫీస్‌లోనూ జరిగాయి. అయితే కొందరు తెలిసీ తెలియక మీడియా ఇష్టమొచ్చినట్టు వార్తలు రాశారు. మా దగ్గర ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యమయ్యా యని, కోట్ల రూపాయల నగదు దొరికిందని ప్రచారం చేశారు. అవన్నీ అవాస్తవాలే' అని స్పష్టం చేశారు. 'దయచేసి మా మీద తప్పుడు వార్తలు వేయొద్దు. ఐటీ అధికారులకు పూర్తిగా సహకరించాం. 24 క్రాఫ్ట్‌లో లావాదేవీల వివరాలు తీసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిష న్.. ఇలా అన్నింటి పత్రాలూ చూపించాం. బంగారానికీ లెక్కలు చూపాం. ఎవరి దగ్గర ఎంత ఉండాలో అంతే ఉంది. మా అందరి దగ్గర కలిపి రూ.20 లక్షల నగదే దొరికింది.

# ఇందిరమ్మ పేరున ఒక్క ఇల్లూ ఇవ్వం

**కరీంనగర్, జనవరి 25:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడతామంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయబోమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యా ఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడంలేదని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డు లపై సీఎంతోపాటు పీఎం ఫొటో కూడా పెట్టవలసిందే అన్నారు. మోదీ ఫొటో పెట్టనప్పుడు రాష్ట్రానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకుంటే కేంద్రమే నేరుగా బియ్యం ఇచ్చే ఆలోచన చేస్తుందని చెప్పారు. కరీంనగర్‌లో శనివారం నగర మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు లెంకల స్వప్నవేణు, శ్రీదేవిచంద్రమౌళి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులపై ఎంవోయూలు జరిగా యంటూ జరుగుతున్న ప్రచాంమంతా హంబక్ అని కొట్టిపారేశారు. బీజేపీలో చేరతామని చాలామంది వస్తున్నారని, కబ్జాకోరులను తమ పార్టీ చేర్చుకోబోమని తెలిపారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత 10 సంవత్సరాల నుంచి బీఆర్‌ఎస్ తనను అభివృద్ధి పనులకు పిలువలేదని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధుల దారి మళ్లింపుపై తాను కొట్లాడటంతో కేసీఆర్ తిరిగి మంజూరు చేశారని గుర్తు చేశారు.

# దిగజారుడు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం అని చెప్పడానికి దావోస్ పెట్టుబడులే నిదర్శమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత రికార్డుస్థాయిలో లక్షా 78 వేల 959 కోట్ల పెట్టుబ డులు రావడం ఇదే తొలిసారి అని స్పష్టం చేశారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ ఒక్క ఉద్యోగమిచ్చిన పాపాన పోలేదని, రా ష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల పదేళ్ల నిరీక్షణ ఇంది రమ్మ ఇళ్లతో తీరబోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ల పక్షపాతి అని, ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల హయాం లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణలో పాలన సాగుతోందన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభం కాబోతున్నాయని, ఇది రాష్ట్రంలోని పేదలందరికీ పెద్ద పండుగ అని మహేశ్‌కుమార్‌గౌడ్ వివరించారు. బీఆర్‌ఎస్‌నే తలకు కనువిప్పు కలిగేలా కాంగ్రెస్ పాలన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేత లు చేస్తున్న విమర్శలు దెయ్యాలు వేదాలు వల్లించిట్టు ఉన్నాయని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్‌ఎస్ నాలుగు ముక్కలు కావడం ఖాయమని, ఆ పార్టీలో తండ్రీకొడు కు తప్ప ఎవరూ మిగలరని వ్యాఖ్యానించారు.

# సమిష్టి కృషితో ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్పూర్

పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకం కావాలి..

అమీన్పూర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..



అమీన్పూర్ (వాయిస్ టుడేన్యూస్): మున్సిపల్ పాలకవర్గం నిరంతర కృషి.. ప్రజల భాగస్వామ్యంతో అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని తెలిపారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు.మున్సిపల్ పరిధిలో 80% పైగా అభివృద్ధి చేశామని పాలకవర్గ సభ్యులు తెలియజేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదవులు ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని భవానిపురం వెంకటరమణ కాలనీ లో సహ్ గర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన సంస్థకు అభినందనలు తెలిపారు. భవానిపురం పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి మాస్టర్ పోటీల్లో రాణించాలి

### రంగారెడ్డి జిల్లామాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్

శేరిలింగంపల్లి, జనవరి 25(వాయిస్ టుడే): జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు కేరళలో నిర్వహించే జాతీయ మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లామాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ పిలుపునిచ్చారు. జాతీయ మాస్టర్స్ పోటీల్లో పాల్గోనున్న రంగారెడ్డి జిల్లా మాస్టర్లకు శనివారం చందానగర్ పీజేఆర్ స్టేడియం లో ట్రాక్ సూట్లను అందచేశారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ తమ జిల్లానుండి 23 మాస్టర్స్ (12 మహిళలు, 11 పురుషులు) పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ నెల 5 వ తేదీన నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ పోటీల్లో 100 మెడల్స్ సాధించి 2వ స్థానంలో నిలిచినట్టు, జాతీయ స్థాయిలో సైతం రాణించడం ఖాయమని కొండా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి, శివలీల రెడ్డి, నాగలక్ష్మి, శైలజ, శ్వేత, ఏసురత్నం, రామారావు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మియాపూర్ కాంగ్రెస్ నాయకులు



శేరిలింగంపల్లి, జనవరి 25(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అరణ్యభవన్ లోని ఆమె ఛాంబర్ లో కలసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఆమె మరిన్ని విశిష్టమైన సేవలు అందించాలని అలాగే ప్రజా సమస్యలపై అనర్గళంగా మాట్లాడి వాటినీ పరిష్కరించి, మహిళా నాయకురాలిగా తెలంగాణకు తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, మియాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాయికోటి శ్రీకాంత్, నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




శేరిలింగంపల్లి, జనవరి 25(వాయిస్ టుడే): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ లోని న్యూబ్లూమ్ హైస్కూల్లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ వారు జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవము'గా 2011వ సంవత్సరము నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం 'ఓటింగ్ వంటిది ఏదీ లేదు – నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు మరియు కళాశాలలో అవగాహన కార్యక్రమాలలో భాగంగా వక్తృత్వ, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు అలాగే ర్యాలీలు నిర్వహిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత వీధులలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఫణికుమార్ , సభ్యుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్ ఫెస్టివల్‌లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచిపోలేనిది

### ఉప్పల్ కార్పోరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఫుడ్ ఫెస్టివల్ లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచిపోలేనిదని ఉప్పల్ కార్పోరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. కేవలం మార్కులు– ర్యాంకుల వెనుక పరిగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్న ఈ రోజుల్లో చైతన్య భారతి స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందని కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్కూల్ యాజమాన్యానికి,విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ వెంకన్న గౌడ్, సత్తార్, ప్రణయ్ యాదవ్,రాఘవేంద్ర గుప్త, హనుమంత్. బజార్ నవీన్ గౌడ్ అమర్,సత్యం పాల్గొన్నారు.

## నిరుపేద బిడ్డ ఆపరేషన్‌కు ఆర్థిక దాతలు సహాయం చేయడం సంతోషకరం

**– జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**ఓ పేదరాలి ఆపరేషన్ కు దాతల సహాయం..ప్రాణాలను కాపాడిన ఆపన్న హస్తాలు**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఓ పేదరాలికి ఆపద వస్తే ఆదుకునేందు మేమున్నామంటూ పలువురు దాతలు ముందుకు వచ్చారు. హెల్పింగ్ హ్యాండ్స్ అంటూ తమవంతు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవడమే కాకుండా ఆ పేదరాలి ప్రాణం కాపాడారు. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్ ఎల్బీనగర్ లోని రాక్ టౌన్ కాలనీలో గల ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో గత పదేళ్లుగా స్వీపర్ గా పనిచేస్తున్న లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి వెళ్ళి ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా ఆమె కడుపులో సమస్య ఏర్పడిందని, శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెప్పారు. శస్త్రచికిత్సకు సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. పేదరికంలో ఉన్న లక్ష్మమ్మ అప్పటికే వివిధ రకాల టెస్టుల కోసం 50 వేలు ఖర్చు చేసింది. ఇక ఆపరేషన్ కు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంది. అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య లక్ష్మమ్మ పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి చలించిపోయారు. తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి లకు చెప్పి వారి సహాయం తీసుకున్నారు. అదే విధంగా లక్ష్మమ్మకు అపార్ట్మెంట్ వాసుల నుంచి ఆర్థిక సహాయం కోరుతూ ఆయన వాట్సాప్ గ్రూపులో మెస్సేజ్ పెట్టారు. దీంతో అపార్ట్మెంట్ లో ఉంటున్న 50 కుటుంబాలు స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించారు. ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ వాసులు చేసిన ఆర్థిక సహాయం లక్షా 32 వేల రూపాయలు జర్నలిస్టు మామిడి సోమయ్య, అపార్ట్మెంట్ అసోసియేషన్ కోశాధికారి ఏ.రవీందర్ రెడ్డి కలిసి బాధితురాలు లక్ష్మమ్మ కు అందజేశారు. అదే విధంగా లక్ష్మమ్మ పరిస్థితిని ఎల్బీనగర్ కి చెందిన ప్రముఖ సోషల్ వర్కర్స్ దోసపాటి రాము, యశస్విని లకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి తమవంతు సహాయంగా లక్ష రూపాయలు ఇచ్చారు. దాతలు చేసిన ఆర్థిక సహాయంతో కామినేని ఆసుపత్రిలో అడ్మిట్ అయిన లక్ష్మమ్మకు రెండు రోజుల్లో శస్త్రచికిత్స చేశారు. ఈ పరిస్థితి తెలుసుకున్న ఆసుపత్రి యాజమాన్యం కూడా లక్ష్మమ్మ ఆపరేషన్ కు అయిన ఖర్చులో కొంత తగ్గింపు చేసింది. ప్రస్తుతం లక్ష్మమ్మకు శస్త్రచికిత్స జరిగి క్షేమంగా ఉంది. ఇదిలా ఉండగా లక్ష్మమ్మకు మరికొంత ఆర్థిక సహాయం చేయడానికి కొందరు రాక్ టౌన్ కాలనీ వాసులు సైతం ముందుకు వచ్చారు. మానవత్వం ఉన్న కొంతమంది కాలనీ వాసులు తమకు తోచిన సహాయం చేశారు. లక్ష్మమ్మ పట్ల ఇంతటి సానుభూతి రావడానికి కారణం...కరోనా సమయంలో పనులు లేక పస్తులు ఉంటున్న పేదలకు, వలస కూలీలకు ఆమె ఆమె అన్నం పెట్టింది. ఆమె ఓ సాధారణ కార్మికురాలే అయినా, ఆమె చేసిన సహాయం స్ఫూర్తిదాయకం. అంతేకాకుండా అందరితో కలివిడిగా ఉండడం, ఆమె చేసే మంచి పనులు ఆమెను ఈ విధంగా ఆదుకున్నాయని చెప్పవచ్చును.





## భారతమాత హారతి కార్యక్రమం

హైదారాబాద్, జనవరి 25 (వాయిస్ టూడే): భారతమాత హారతి కార్యక్రమంలో భారతమాత విగ్రహ ఊరేగింపు ర్యాలీ ప్రసాద్ ఐమ్యాక్స్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైంది. గత 8 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, బీజేపీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు. కేశబోయిన శ్రీధర్, సుధాకర్ మల్లేష్, మిస్ మనీలా, శాంతి కుమార్, రణీత్, భాను ప్రకాష్, మీర్జా, అంజన్ కుమార్, అమంత్, పద్మజతో కలిసి పాల్గొన్నారు.



## ఐదు లక్షల రూపాయల ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే

### కృతజ్ఞతలు తెలిపిన రోగి కుటుంబ సభ్యులు

ఇబ్రహీంపట్నం, జనవరి 25 వాయిస్ టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఏర్పుల రమేష్ కు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే. మంచాల మండల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఏర్పుల రమేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర ఆపరేషన్ నిమిత్తం రూ 5లక్షల ఎల్ఓసిని, రోగి కుటుంబ సభ్యులకు, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. అత్యవసర సమయంలో ఐదు లక్షల రూపాయల ఎల్ఓసిని అందజేసి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రమేష్ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమాల్ పూర్ శ్యామ్ లాల్ రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

### విద్యార్థులకు కలెక్టర్ ఓటర్ కార్డు అందజేత




ఇబ్రహీంపట్నం, జనవరి 25 వాయిస్ టుడే: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని డిగ్రీ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి మరియు తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని ఆధ్వర్యంలో కళాశాల నుండి బయలుదేరి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం పొందిన సందర్భంగా డాక్టర్ రాకేశ్ భవానిని కలెక్టర్ నారాయణరెడ్డి మెమెంటోతో అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవాని, కలెక్టర్ కు తాము చేస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ నారాయణరెడ్డి చేత ఓటర్ ఐడి కార్డులు అందజేశారు.

# జర్నలిస్టుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి

**ఏసీపీని కోరిన కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్**

**బోర్ల వద్దకు, సామాన్యులను ఇబ్బందులకు గురిచేయొద్దు**

**డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదులు చేయండి**

**కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు**



కూకట్‌పల్లి, జనవరి 25(వాయిస్ టుడే): సమాజంలో గౌరవప్రదమైన జర్నలిజం వృత్తిని అప్రతిష్టపాలు చేస్తున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, జర్నలిస్టులది అతి కీలకమైన పాత్ర అని చెప్పారు. కానీ ఈ మధ్యకాలంలో కొత్త దోరణిలతో జర్నలిస్టుల విలువలు మస్కబారే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు అండగా నిలవాల్సిన జర్నలిస్టులే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తుండడం విచారకరమన్నారు. సమాజంలో ఈ పోకడలతో జర్నలిస్టులు అంటే సామాన్యులకు చులకన భావం ఏర్పడుతుందని ఆవేదన చెందారు. జర్నలిస్టుల విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని ఏసిపిని కోరారు. జర్నలిజం ముసుగులో అక్రమ మార్గంలో వసూళ్లకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బోర్ల దగ్గరికి, సామాన్యులు ఇల్లు కట్టుకుంటే వారి దగ్గరికి వెళ్లి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపికి జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉన్న జర్నలిస్టులకు ప్రస్తుతం ఉన్నటువంటి వారికి చాలా వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. జర్నలిస్టుల పట్ల సామాన్యులకు చులకన భావం ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. బాధితుల వద్ద నుంచి ఫిర్యాదులు అందితే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డమీది బాలరాజు, ఆర్. కె. దయాసాగర్, తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, ఎం ఏ కరీం, నవీన్ రెడ్డి, ఏబీఎన్ వేణు, నాగరాజు, క్రాంతి, గంగరాజు, సదా మహేష్, మాణిక్య రెడ్డి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.




## కరాటి విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్టులు

సికింద్రాబాద్, జనవరి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): విక్టరీ షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ -డు ఇండియా ఆధ్వర్యంలో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ నాచారంలో కరాటి బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. శివ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిషాత్ అంజుమ్,చీఫ్ ఎగ్జామినర్ మల్లికార్జున్ గౌడ్,ఎగ్జామినర్ మహేష్ విచ్చేశారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. వారు పట్టుదలతో, నైపుణ్యంతో, ఆత్మవిశ్వాసంతో కఠిన శిక్షణ తీసుకొని పసుపు, నారింజ బెల్టులు అందుకున్నారు.ఈ సందర్భంగా అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గారైన శివ కుమార్ మాట్లాడుతూ కరాటి ప్రాముఖ్యత గురించి వివరించి, శారీరక,మానసిక లబ్ధి పొందడానికి ఈ కరాటి విద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్త గా బెల్టులు పొందిన విద్యార్థులు ఎంతో ఆనందంతో, గర్వంగా పసుపు నారింజ బెల్టులను అందుకున్నారు.ఈ కార్యక్రమాన్ని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ నాచారం లో కరాటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డి. విగ్నేష్,రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## రాష్ట్ర ప్రభుత్వంక్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జనవరి 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీ హెచ్ బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమ్య మైదానంలో నిర్వహిస్తున్న రెండవ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్స ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సంగారెడ్డి టీం, ఎస్ టీ ఓ టీంలకు టాస్ వేసి టోర్నమెంట్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రజా పాలనా విజయోత్సవంలో భాగ%శ%గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గతంలో మాదిరి కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలుమార్గాలు అన్వేషిస్తుందని తెలిపారు. అద్భుత స్పందన క్రీడాకారుల నుండి ఆటలాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. గెలిచిన వారు గెలుపును నిలుపుకోవాలని, ఓడిన వారు గెలుపు కోసం పోరాడాలని అన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపాలని తెలిపారు. సికింద్రాబాద్ ఆర్మీ టీం, వైజాగ్ ఆంధ్రప్రదేశ్ టీం మధ్య జరిగిన పోటీని ప్రజలు ఆసక్తిగా చూసారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, జోజమ్మ, అరవింద్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఫణింద్ర, సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకేల్, రేష్మా, గిడుగు అప్పారావు, పిడికిడి గోపాల్ చౌదరి, మహేష్ గౌడ్, శ్రీధర్, రాము, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రెనోవా హాస్పిటల్ సౌజన్యంతో మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు

### ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జనవరి 25(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ సొసైటీ నందు రెనోవా హాస్పిటల్ వారి సౌజన్యంతో మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ కార్యక్రమానికి విచ్చేసి టెస్ట్ ల గురించి వాటి ప్రత్యేకతలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు లివర్ ఏ విధంగా ఉంటుంది, అవయవానికి సంబంధించి డాక్టర్లు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇలాంటి టెస్టులు ప్రస్తుతానికి ఎక్కడ అందుబాటులో లేదని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు మందలపు సాయిబాబా చౌదరిను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా హాజరయ్యి లివర్ కు సంబంధించిన టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న గోరే, కాలనీవాసులు శ్యామలరాజు, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి మానశిక వికాసాన్ని పెంచుతాయి

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీ జనవరి 25(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్య మంత్రి వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు నియోజకవర్గం పరిధిలోని సమీప పరిసర ప్రాంతాలలో ఉన్న ఆసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరివర్ధన్ రెడ్డి మరియు బండి రమేష్ హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడతాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు.





ఇటీవల సతివియోగం పొందిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ని శనివారంరోజు మునుగోడు శాసనసభ్యులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు..మీనా నగర్ లోని వారి స్వగృహంలో పరామర్శిస్తున్న దృశ్యం.

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంతో ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పాశం భాస్కర్, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పడమటి జగన్ మోహన్ రెడ్డి, వేముల అశోక్ తదితరులు దృశ్యం.

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం.. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ల ఆదేశాలు

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి**

**ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి**

**నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం,రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ం% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## శ్రీకరి మాహసన హై స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, జనవరి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పంతో శ్రీకరి మాహసన హై స్కూల్ ను చైర్మన్ నగులూరి సాయిబాబా స్థాపించారని స్కూల్ ప్రిన్సిపల్ రాజన్ చౌహన్ అన్నారు. హైదరాబాద్ మల్లాపూర్ లో శ్రీకరి మహాసన హై స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు సుచిత్ర రేఖ, పద్మజ రేఖ, ప్రిన్సిపాల్ రాజన్ చౌహన్ మాట్లాడుతూ... కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థుల పైన ఒత్తిడి తెస్తున్నారు... అలా ఉండకూడదు అని సంకల్పంతో పాఠశాల చైర్మన్ నందూరి సాయిబాబా వారి కుమార్తెలు సుచిత్ర రేఖ, పద్మజ రేఖ, గిరిజ రమణి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసి వారిని దేశా అభివృద్ధికి తోడుపడేలాగా తీర్చిదిద్దుతున్నామూ అన్నారు. విద్యార్థుల ఉల్లాసం కోసం క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యలో భాగం చేస్తున్నామని తెలియజేశారు పాఠశాల ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు కావలసిన సందర్భంగా ఈరోజు పాఠశాల ఆవరణంలో మొదటి వార్షికోత్సవం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాచారం ఇనిస్పెక్టర్ రుద్వీర్ కుమార్,4వ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,5వ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

**మంత్రి పొన్నం ప్రభాకర్ను ఆయన నివాసంలో కలిసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం**

సికింద్రాబాద్, జనవరి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల జాతి స్థితిగతులు తెలుసు అని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు నేతృత్వంలో సంఘం ప్రతినిధులు శనివారం హైదరాబాదులోని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో కలిసి ఎరుకల కులస్తుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 8 లక్షల జనాభా కలిగి ఉన్న ఎరుకల కులస్తులు విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థిక సామాజిక రాజకీయంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. రాజకీయంగా మా జాతి పక్షాన మాట్లాడే వారే లేక వెనకబడి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసీలకు రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి లోన్స్ సబ్సిడీలు అందించాలని కోరారు. అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. మంత్రిని కలిసిన వారిలో కూతాడి రవి కుమార్, వనం రమేష్, నరసింహ, యాదగిరి, శ్రీరాములు, ఎల్లయ్య, కేతిరి రాజశేఖర్, సదానందం, మాను పాటి రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అర్హులందరికీ ఈ సంక్షేమ పథకాలు అంది ఎలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, మార్గదర్శకాలు అనుకూలంగా చుడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉంది.. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుండి భువనగిరి బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు %-% మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు,అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని,ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఓటరు నమోదు మరియు ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా కలెక్టరు గారి చేతుల మీదుగా అవార్డులు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా, రెవిన్యూ అదనపు కలెక్టరు వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్ , మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణా రెడ్డి, ఎంపీడీవో నవీన్ కుమార్ ఇతర అధికారులు, పట్టణ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

**యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గంగాదర్**

**అర్హులైన నిరుపేదల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న 35వార్డు కౌన్సిలర్ తంగరపల్లి శ్రీవాణి రవికుమార్**

**ఆర్.బి నగర్ 35 వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ విజయవంతం**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అర్హులైన పేదల నుండి దరఖాస్తులు స్వీకరించిన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందజేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలందరి ఆర్జీలను స్వీకరిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం 35వార్డు కౌన్సిలర్ తంగల్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆమె అన్నారు. భువనగిరి మున్సిపాలిటీలోని 35 వ వార్డు ఆర్ బీ నగర్ లోని వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ సమక్షంలో ప్రభుత్వ అధికారులు శుక్రవారం స్థానిక వినాయక మండపం వద్ద నిరుపేదల అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడానికి ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి అర్హులైన పేదల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా అర్హులైన వారికి వర్తింప చేస్తామని తెలిపారు. ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉన్నట్లయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంబంధిత అధికారులను దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తంగేళ్లపల్లి సురేష్ కుమార్, చాంద్, మాచర్ల వినయ్, వినోద్, చాట్ల విజయకుమార్, అంకర్ల నర్మద , జ్ఞానేశ్వర్ గుప్త ,మాటూరి కృష్ణ, బండి దానయ్య, ఎలిమినేట్ కుమార్ ,హమీద్, పెండం సుదర్శన్, బెలిదే సత్యనారాయణ, జెల్ల పుండరీకం, బండి సురేష్,ఆర్పీలు గోరింకల లక్ష్మి నాగమణి, మాచర్ల వరాలు,జాంగిర్బి, చాట్ల అనురాధ, మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల చివరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు అంశాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు.అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో పలు సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే వాటిని అధికారుల తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తారమన్నారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వాటర్ సమస్య పారిశుధ్యం పైన ఎప్పటికప్పుడు,సందర్శించడం తో పాటు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గుట్ట పట్టణంలోని మూడవ వార్డులో గుంతను పూడ్చివేయాలని అధికారులకు తెలిపారు. తదుపరి కార్యచరణ వసతుల కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో వచ్చే ఎలక్షన్స్ వరకు ఇప్పుడున్న కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పాతగుట్ట, యాదగిరి పల్లి,అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.యాదగిరిగుట్టలో మూడు చెరువులను నింపడం,ఎండాకాలం నీళ్ల ఎద్దడి రాకుండా,.మిషన్ భగీరథ కోసం. 210 కోట్ల తో నూతంగా పైప్ లైన్ వేయడం ద్వారా,మర్చి ఏప్రిల్ వరకు ,నీళ్లు వస్తాయన్నారు.రాబోయే రోజుల్లో మున్సిపల్ నూతన భవనం నిర్మాణం కాబోతుందిన్నారు,గాంధీ నగర్ నుండి యాదగిరిపల్లి వరకు రోడ్డు నిర్మాణం అవుతుందన్నరు. 26 జనవరి సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను, ప్రతి మండలంలో ఒక గ్రామాన్నికి ఎంపిక చేసి యూనిట్ గా పథకాలను అందజేస్తామన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యత సాధించి జాతీయ స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూషోల్లా శ్రీనివాస్ సొంత నిధులతో 1 లక్ష 20వేల రూపాయలతో120 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



భువనగిరి మండలంలోని బండసోమరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాల మీద వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృశ్యం.

– భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి)

## సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు హాలిడే ప్రకటించండి

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బంజారా సేవాలాల్ సంఘ నాయకుల విజప్తి**



కరీంనగర్, జనవరి 25 (వాయిస్ టుడే): సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించి ప్రతి ఏటా ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర నాయకులు కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. దేశంలో ఉన్నటువంటి 15 కోట్ల పై చిలుక జనాభా కలిగిన బంజారాలకు సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవమన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామన్నారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్రాల దృష్టికి తీసుకెళ్లి హాలిడే ప్రకటించేలా చేయాలని కోరారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతానని ఈ సందర్భంగా బండి సంజయ్ తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్ సింగ్ నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాష్ట్ర నాయకులు రాజు నాయక్, శభాష్ జాదవ్, రెడ్యా నాయక్, మోహన్ నాయక్, శ్రీనివాస్ చౌహాన్ ఉన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాగజ్ నగర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ వాయిస్ టుడే : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని బట్టుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు భట్టుపల్లి గ్రామంలోని ప్రభుత్వ సెకండరి పాఠశాల యందు అరోగ్యం పై అవగాహన కల్పిస్తూ మరియు మోటివేశనల్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు బాలికల దినోత్సవ సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించారు ఆరోగ్యకరంగా ఉండాలంటే వాకింగ్ యోగ ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టకరమన్నారు మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి కుటుంబ సభ్యులందరికీ మీరు తమ వంతు బాధ్యతగా తీసుకొని చెడు వేసినాలకు దూరంగా ఉండి కుటుంబాలను కాపాడడం పై శ్రద్ధ పెట్టాలని వారు బాలికలకు సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాకాంత్ డాక్టర్ సునీత డాక్టర్ నాచగిరి డాక్టర్ భానుప్రసాద్ డాక్టర్ రావుజి మరియు జిల్లా పరిషత్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత సిబ్బంది మరియు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.




## కళ్యాణలక్ష్మితో ఆడపడుచులకు అండ

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



తిమ్మాపూర్, జనవరి 25 (వాయిస్ టుడే): నిరుపేద ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు ఆర్థికంగా కొండంత భరోసా అందిస్తున్నాయని అన్నారు. ఆడపడుచుల సంతోషకరమైన భవిష్యత్తు కోసం ఈ పథకాలు ఎంతో మేలు చేస్తాయన్నారు.పేదల జీవితాల్లో వెలుగు నింపడమే తమ ప్రభుత్వం లక్ష్యమని, ఈ దిశగా ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి వెనుకంజ లేకుండా పని చేస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ పథకాల అమలు ద్వారా ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరాలన్నదే మా సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ఉప తహశీల్దార్ బి. రాకేశ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధోని లక్ష్మినారాయణగౌడ్, గోపు మల్లారెడ్డి, బండారు రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, రాము, సిరిగినేని కొండల్ రావు, ఇనుకొండ వీరచంద్రారెడ్డి, డాక్టర్ బండారుపల్లి లక్ష్మణ్, తమ్మనవేణి రమేశ్, పోతుగంటి శ్రీనివాస్,ఆసిక్ పాషా,కాసర్ల సమ్మయ్య, పొన్నాల చిరంజీవి, గోదారి రాజమల్లు, వరాల అనిల్, తాళ్లపల్లి శ్రీనివాస్, బూత్కూరి శ్రీనివాస్, రాచపల్లి దుర్గాప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపుతోనే మార్పు

**ఇండియన్ సైకియాట్రిక్ సమ్మిట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

మానకొండూరు, జనవరి 25 (వాయిస్ టుడే): మానసిక ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన పెంచినప్పుడే మార్పు సాధ్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. హైదరాబాద్ లోని నోవాటెల్ హొటల్‌లో నిర్వహించిన ఇండియన్ సైకియాట్రిక్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక మంది మానసిక సమస్యతో తమతమవుతున్నారు అన్నారు. మనిషి మానసిక స్థితిపై ఒత్తిళ్లు తీవ్ర ప్రభావం చూపిస్తాయన్నారు.ఇప్పటి జీవన శైలిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలు నిత్యకృత్యంగా మారాయన్నారు. సమాజంలో రోజురోజుకు తీవ్రతరమవుతున్న మానసిక సమస్యలపైన, మానసిక ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని డాక్టర్ కవ్వంపల్లి అభిప్రాయపడ్డారు.మానసిక ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలకు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఈ సమ్మిట్ దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి సమ్మిట్‌లు మన సమాజ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సైకియాట్రిక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు, సైకియాట్రిస్ట్‌లు, ఆరోగ్య రంగ నిపుణులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 26 జనవరి 2025



## ముదిగొండలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం యువతతో ప్రతిజ్ఞ

### ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం ఆర్డీఓ గరిడే నరసింహారావు

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించుకోవాలి తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

ముదిగొండ మండలం జనవరి 25 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో శనివారం ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గరిడే నరసింహారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే అని అభివృద్ధి వైపు పయనించాలన్నా సరైన పాలకులను ఎన్నుకోవాలన్నా ఓటరు చేతిలోనే ఉంది స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించుకుంటే దేశ భవిష్యత్తు నిర్దేశించే అస్త్రం అవుతుందనీ అన్నారు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల,కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు అనంతరం ముదిగొండ బస్టాండ్ సెంటర్ వద్ద మానవ హరంగా ఏర్పడి యువతతో స్లోగన్స్ చెప్తూ ఆర్డీఓ నరసింహారావు,తహసీల్దార్ సునీతా,కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని ఐలయ్య మరణం తీరని లోటు

**లింగాల రవికుమార్**



ఖమ్మం జనవరి 25.( వాయిస్ టుడే ) సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నిబద్ధత గల కమ్యూనిస్టు నేత పేదల పక్షపాతి కామ్రేడ్ కాసాని ఐలయ్య మరణం అత్యంత బాధాకరమని వారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాసాని ఐలయ్య ప్రజలకు ఎనలేని సేవలు అందించి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని తెలిపారు వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతామని లింగాల తెలిపారు



## గంగంపాలెంలో ఉచిత పశు వైద్య శిబిరం



గోకవరం (వాయిస్ టుడే ): మండల కేంద్ర పరిధిలోని, గంగంపాలెం రైతు సేవా కేంద్రం నందు శనివారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో 52 పశువులకు, 98 జీవాలు( గొర్రెలు, మేకలకు) మండల పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణవేణి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం ద్వారా 40 మంది రైతులు లబ్ధి పొందారు. పశువులలోని గర్భకోశ వ్యాధులకు, కుక్కలకు, కోళ్లకు వ్యాక్సిన్లు, గొర్రెలకు, మేకలకు, డి. వర్మింగ్ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సీతా దుర్గ బాబు, కూటమి నాయకులు శాలపు మహారాజుల చేతుల మీదుగా పాడి రైతులకు పశువులు మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎం. నివేదిత, ఎం.శ్రీను, జి. వీరబాబు, ఎం.శ్రీనివాస్, జి.సురేష్, ఏ.హెచ్.ఎ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 25: ఓటు ప్రజాస్వామ్య సమాజంలో అత్యంత శక్తివంతమైందని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ అన్నారు.

యువజన అధికారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరింటెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటింగ్ సిస్టం పైన క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన బి. శ్రీజ, ఎం.భవాని, కె.రచన, ఎస్ ప్రవళిక, ఎం. హర్షిత, పి.మహేష్, బి. మహేష్, సిహెచ్ రచన, బి మధులత, ఎం హర్షిత లకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి

### రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ

### రోడ్డు భద్రత అవగాహన వాహన ర్యాలీను సిపి అంబర్ కిషోర్ ఝూతో కలసి ప్రారంభించిన మంత్రి.

### స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడిపిన మంత్రి

### విలేకరులకు హెల్మెట్‌లను అందజేసిన మంత్రి



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 25బీ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను వరంగల్ పొలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కు హెల్మెట్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల ప్రజల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.

సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ట్రాఫిక్ ఏసీపీ టీ సత్య నారాయణ, టౌన్ సీఐ లు టీ గోపి, యం ఏ షుకూర్, జె వెంకటరత్నం, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది,ఎం జి ఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.





## వాయిస్ టుడే దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ధర్మసాగర్, హసన్ పర్తి తహసీల్దార్‌లు



## తపస్ కాలమానిని ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 25 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రాంగణంలో నిన్న రాత్రి జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో శ్రీ పులి సరోత్తం రెడ్డి తపస్ కాలమానిని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ వచ్చే విధంగా కృషి చేస్తానని, 317 జీవో బాధితులకు అందరికీ న్యాయం చేసి వారిని వారి సొంత జిల్లాలకు వెళ్లే విధంగా చూడాలని, పి.ఆర్.సి.ని ప్రకటించాలని పెండింగ్ డి.ఏ లను విడుదల చేయాలని, పెండింగ్ బకాయిలన్నీ కూడా వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మానుకోట జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ముడుంబా తిరు వెంకటాచార్యులు, రాగి సోమ నరసయ్య చారి, జివిలికపల్లి నరహరి, వొమ సంతోష్,మహిళా ఉపాధ్యక్షురాలు వనం పద్మ, రావుల బుచ్చయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండ శ్రీనివాసరెడ్డి, అమర గొండ మహేందర్, మేరుగు రమేష్, ఆకోజు అరుణ్ కుమార్, దుండిగుడి సురేష్, కోడం మధుసూదన్ రెడ్డి, మండల రాజు, కందగట్ల వెంకటేశ్వర్లు, కొండ సుధాకర్, మహాదేవుని వీరేశం, తాళ్లపల్లి రాజు గుజరాతి శివకుమార్, తెమడ హరిబాబు, జంజిరాల చంద్రశేఖర్, జంపాల సోమయ్య, దేవరకొండ కళ్యాణి, చె న్నోజు కళ్యాణ్ కిన్నెర సురేష్, మునుకుంట్ల మధుకర్, బొజ్జ సురేందర్, మొదలగువారు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథన్ కేకన్ వారి చేతుల మీదుగా జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 25 వాయిస్ టుడే: మహబూబాబాద్ జిల్లా జనవరి 25 శనివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫీ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు కలిసి ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆఫీస్ లో కమిటీ సభ్యులు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతులు మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ఆవిష్కరణ చేయడం జరిగింది, ప్రమాదాలు డ్రగ్స్ మత్తు పదార్థాలపై యువత దూరంగా ఉండాలని దీనిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని సందర్భంగా ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తెలియజేశారు, కచ్చితంగా సపోర్ట్ ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అడ్వైసర్ మెంబెర్స్ బికె వీరయ్య, మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గండి మురళి. జాయింట్ సెక్రటరీ పాక ధర్మేశ్వరరావు, కామెంట్ సభ్యులు వి నవీన్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ మడ్డి పెద్ది సంధ్య, మాధవి, పూషా స్నేహలత పాల్గొన్నారు.

## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం



తొర్రూరు, జనవరి 25 వాయిస్ టుడే: మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇట్టె మాదవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరిక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బుచ్చయ్య మాట్లాడుతూ 2015 నుంచి తొర్రూరు ప్రాంతంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ చేపట్టిన ప్రతీ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్షిక పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ మండల గౌరవ సలహాదారుడు కొత్త వెంకట్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు యనమాల శ్రీధర్, నక్క మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మేరు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

### మేరు కులస్తుల సమస్యలను పరిష్కరించి అండగా ఉంటా: మంత్రి

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 25: మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మేరు సంఘం, వరంగల్ జిల్లా- 2025 క్యాలెండర్ ని తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ, శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...మేరు కులస్తుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుటకు సహాయపడతానని,మేరు కులస్తులకు ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లలో, రేషన్ కార్డులలో న్యాయం చేస్తానని, వారు టైలర్ పని చేసుకుంటూ కులవృత్తిపై జీవనం సాగిస్తున్నారని, నిరుపేద మేరు కులస్తులకు పెద్ద మేకర్, జుకి కుట్టు మిషన్లను అందిస్తానని, స్కూల్ యూనిఫామ్ కుట్టు పని ప్రభుత్వ పరంగా వారికి వచ్చే విధంగా కృషి చేస్తానని, అలాగే వరంగల్ రంగసాయి పేటలో మేరు కులస్తుల ఆధీనంలో ఉన్న స్మశాన వాటిక స్థలంలో మేరు కులస్తులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ ను 50 లక్షల రూపాయలతో మంజూరు చేసి,భవనం నిర్మిస్తానని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, భోలకొండ రవితేజ,గూడూరు బాలాజీ, కర్నె రవీందర్,జిల్లా లీగల్ అడ్వైసర్ రాయబారపు బిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ లక్ష్మీ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాళ్ల దయాకర్, వరంగల్ పట్టణ అధ్యక్షులు వోడపల్లి వీరన్న, వరంగల్ మండల అధ్యక్షుడు సోమ మధు, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి సుధాకర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





### డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన నగర మేయర్ సుధారాణి

### మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 25: తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను శనివారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. మరియు ఇట్టి 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, స్టేట్ జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ప్రధాని కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, కార్యవర్గ సభ్యులు నీరుటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడుప అశోక్, కౌడగానీ మోహన్‌రావు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకం: వొడితెల ప్రణవ్

**కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే వ వీధి రౌడీవా?**

**గ్రామ సభలో ప్రజలు నిన్ను తిరస్కరించారు.**
**దాన్ని ప్రెస్ మీట్ పెట్టీ మరి చెప్పడం హాస్యాస్పదం**

**త్వరలో జమ్మికుంట మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం**



జమ్మికుంట జనవరి 25 (వాయిస్ టుడే): గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామ సభలలో ప్రజలు నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలాగా చూస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కౌన్సిలర్లుగా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకే గ్రామ సభలు నిర్వహించామని,ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చూసి ఓర్వలేని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం,నాయకులు ఒక్కరోజు కూడా ఇలాంటి గ్రామసభలు గ్రామాల్లో నిర్వహించలేదని,నిర్వహించకపోగా తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేకనే చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడేళ్ల పాటు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు.ప్రజలు ఎవరు అధర్యపడవద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే వీధి రౌడీ లాగా ప్రవర్తించి హుజురాబాద్ పరువు తీస్తున్నాడని,ఇకపై కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు.మరోవైపు గ్రామ సభల్లో ప్రజలే ఎమ్మెల్యేను స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారని అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్,దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని త్వరలోనే జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.

**కౌశిక్ రెడ్డి తీరు సిగ్గుచేటు...**

తనపై దాడి జరగలేదని కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టీ మరీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ప్రణవ్ అన్నారు.ప్రజా సమస్యలపై,పథకాలపై ప్రజలకు వివరించాలి కానీ మీడియా వేదికగా తనపై ప్రజల ఆగ్రహాన్ని వ్యక్తపరిచిన తీరు పట్ల స్పందించడం కౌశిక్ రెడ్డి అవివేకతనానికి నిదర్శనమని,మరోవైపు ప్రజలు తిరస్కరించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం అయినవని ఒక్కసారి కౌశిక్ రెడ్డి వాటిని చూసుకోవాలని సూచించారు.పబ్లిసిటీ కోసం,రీల్స్ కోసం ఏం చేస్తున్నాడో ఏం మాట్లాడుతున్నాడో తెలియని కౌశిక్ రెడ్డికి రాబోయే రోజుల్లో హుజురాబాద్ ప్రజలే తన ప్రవర్తన పట్ల తగిన బుద్ధి చెప్తారనీ అన్నారు.



## ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకుందాం

**ఎన్నికలయ్యేదాకా కష్టపడండి.. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇండ్లకు వెళ్లండి**

**కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి: కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్, జనవరి 25 (వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శరవేగంగా దేశాభివృద్ధి జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నూతనంగా నియమించిన బీజేపీ మండలాధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ మోడీ పాలనలోనే పట్టభద్రులు, ఉపాధ్యాయులు సహా అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. రోజ్ గార్ మేళా పేరుతో ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా అవినీతి ఆరోపణలకు తావులేకుండా 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డిలను సమావేశానికి హాజరైన నేతలకు గంగాడి క్రిష్ణారెడ్డి పరిచయం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈసారి ఎలాగైనా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ్రుద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కోరారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలను వివరించాలన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భ్రుతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పీఆర్సీ పెంపు, 317 జీవో సవరణ,డీఏ బకాయిల చెల్లింపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను తుంగలో తొక్కిన అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## లయన్ చింతల కిషన్ పటేల్ ఆధ్వర్యంలో 150 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు



కరీంనగర్ జనవరి 25(వాయిస్ టుడే)లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ మరియు లయన్ పురుమల్ల శ్రీనివాస్ పటేల్ అసెంబ్లీ ఇంచార్జ్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి లో శనివారం జిల్లాకు చెందిన ముగ్గురికి రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో నేటి రోజు వరకు 150 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది. పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది. కంటి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించారు.

# ఆర్టీసీ బస్సు రాకతో ఆనంద డోలికల్లో గ్రామస్తులు

**ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన ఉల్లంపల్లి గ్రామస్తులు**



చిగురుమామిడి (వాయిస్ టుడే): దశాబ్దల కాలంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని ఉల్లంపల్లి, మడద, బంటుపల్లె గ్రామాలకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు దశాబ్దాల కల నెరవేరిందంటూ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో శనివారం ఆర్టీసీ బస్సు సేవలను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పనిచేస్తున్నారని చెప్పారు. చాలా సంవత్సరాలుగా తమ గ్రామానికి బస్సు రాలేదని, ప్రస్తుతం రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఉల్లంపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులను త్వరలోనే చేసే విధంగా చూస్తామని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు. తమ గ్రామాలకు బస్సు సేవలను కల్పించిన కరీంనగర్, హుస్నాబాద్ డిపో మేనేజర్ లకు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, మాజీఎంపీటీసీ రాగుల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్, స్పోర్ట్స్ అథారిటీ మెంబర్స్ వెన్న రాజు, కొడముంజ మహేందర్, మడద గ్రామ శాఖ అధ్యక్షుడు రణధీర్ గౌడ్, రాములపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కమలహాసన్, సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, రాజు గౌడ్, కానవేణి మల్లయ్య, కానవేణి ఓదయ్య, కొండ కాశీ విశ్వనాథం, కొండ జగన్, కోల చంద్రమోహన్, జేరిపోతుల రాజు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## 18 సంవత్సరాలు ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

**తహసిల్దార్ నారాయణ రెడ్డి**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 25: ఓటు ఒక వజ్రాయుధం మని ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసిల్దార్ నారాయణరెడ్డి అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఓటు హక్కు పై అవగాహన కల్పించారు..అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నారాయణరెడ్డి ఎంపీడీవో జయశీలలు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు అర్హులని ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకువలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ చాలా గొప్పదని, దానివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. మన పిల్లలు, దేశ భవిష్యత్తు నిర్ణయించే వెసలుబాటు ఓటు ద్వారా లభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు ఓటు హక్కు పొందడమే కాక ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటును అమ్ముకోవద్దని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవీందర్, ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయులు భూమయ్య జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## నేడే సంక్షేమ పథకాలు ప్రారంభం

**పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 25: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో జయశీల తెలిపారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరుకానున్నట్లు ఎంపీడీవో తెలిపారు అనంతపల్లి గ్రామము నందు రేషన్ కార్డ్స్, రైతు భరోసా పథకము, ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు ఇందిరమ్మ ఆత్మీయ బరోసా పతకాలను మధ్యాహ్నం చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నాలుగు పథకాలకు సంబందించిన లబ్ధిదారులకు అందచేయనున్నారని ఎంపీడీవో జయశీల తెలిపారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ హద్దురాళ్ళ ఏర్పాటును అడ్డుకున్న తహసీల్దార్

**అక్రమ హద్దురాళ్ళ ఏర్పాటు నిలిపివేత**

**ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తప్పవు**

**తక్షణమే స్పందించిన తహసీల్దారు ముద్దసాని రమేష్**

చిగురుమామిడి (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలోని పాంబండ శివారులో 840, 841 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిలో శనివారం కొందరు అక్రమంగా హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపైన తహశీల్దారు ముద్దసాని రమేష్ కు పిర్యాదు అందింది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఆయన, ఇరు వర్గాల వాదనలు విన్నారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హద్దురాళ్లు ఏర్పాటు కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమి సంబంధిత సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి అని తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ, మహాసభల సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో సిపిఎం జెండా ఆవిష్కరణ

ఇల్లందకుంట జనవరి 25 (వాయిస్ టుడే): సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రాము, శనివారం రోజున మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తారని అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ భహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25 ఈ రోజున జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు తిప్పరబోయిన శ్రీకాంత్, కొత్తూరి మల్లయ్య, గ్యారంపల్లి సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

## బోయినపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులచే ఓటర్లకు ఓటింగ్ పై అవగాహన: ప్రిన్సిపాల్ రఘునాథ్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులచే ఓటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ తెలియజేశారు. బోయినపల్లి గ్రామంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్, వివి ప్యాట్, బ్యాలెట్ బాక్సులతో పాటు ఓటు వేసే విధానం పైన అవగాహన కల్పించేందుకు బోయినపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డు, ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్, వి.వి ప్యాట్ మరియు బ్యాలెట్ బాక్సుల నమూనాలతో నిరక్ష్యరాస్యులకు, వృద్ధులకు, భావి ఓటర్లకు, యువ ఓటర్లకు ఓటు వేసే విధానం మరియు ఓటు ప్రాధాన్యత గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథ్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీలత, రాజేశ్వరి, కాసు శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.